# దిగొచ్చిన దేవత




రాక్షసపు ఎండ! సెగలు కక్కే ఎండ!

ఆ ఎండలో మూర్తి నడిచి వెడుతున్నాడు.


అబ్బ! అంత ఎండలో!

అవును. అంత ఎండలో నడిచి వెడుతున్నాడు — డబ్బు లేక.

అవును. అంత ఎండలో నడిచి వెడుతున్నాడు — డబ్బుకోసం.

మూర్తి ఎండలో మాడుతున్నాడని ఆశ్చర్యపడ నక్కర్లేదు.

మూర్తికి ఎండలో మాడటాలనేవి, వానకు తడవటాలనేవి, నడిచి వెళ్లడాలనేవి, డబ్బు లేకపోవడాలనేవి, పరాయాళ్ళ ఇంటి కెళ్ళడాలనేవి — చాలా చాలా — మామూలు విషయాలు.



బలశాలి

ఫోటో— జి. వి. రత్నం (కాకినాడ – 4)

పోయిన తనను సేద తీర్చడానికి దేవత దిగొస్తుం దనుకున్నాడా?

ఆ దేవత 'నిన్ను తలవని రోజంటూ లేదు, మూర్తీ' అంది. అది నిజమేనా? ఇరవై ఏళ్ళుగా తలవని రోజంటూ లేదా? ఇరవై సంవత్సరాలే? ఇరవై సంవత్సరాల కెన్ని రోజు లబ్బా?

లెక్క వేశాడు. లెక్క కుదరలేదు. కుదరక లెక్కవేయలేదు.

కావచ్చు. ఆమె ప్రేమ అలాంటిది. ఆమె ప్రేమను శంకించే పని లేదు. వంటకి మనిషి, ఇంటికి మనిషి, దానికి మనిషి, దీనికి మనిషి ఉంటారు. అవును, ఉంటారు. ఆమెకు బోలెడు డబ్బుంది. అందుచేత కావలసినంత తీరికఉంది. అందుచేత ప్రేమ గురించి ఆలోచించడానికీ, ఆలోచించి మథనపడడానికీ అవకాశముంది.

'నాలాంటి దరిద్రపు వెధవకి అలాంటి అవకాశం ఎలా వస్తుంది? ప్రేమ శిథిలమై భూమిలో కలిసిపోతుంది గాని— అనుకున్నాడు.

మూర్తిని ఆశ్చర్యపరిచింది ఏమిటంటే — కృష్ణవేణి — పదహారేళ్ళ కృష్ణవేణి తనతో ఎంత నిర్లజ్జగా, చనువుగా మాట్లాడేదో, అలానే ఇప్పుడూ మాట్లాడ్డం! ఎటొచ్చీ తనే ఆమెలా మూవ్ అవలేకపోతున్నాడు!

ఆమె తన కుటుంబం గురించి అడిగితే, పొడిపొడిగా మాట్లాడాడు మూర్తి. జీవితం సాఫీగా పోతున్న దన్నాడు. ఇంకా ఏవేవో అన్నాడు. అవన్నీ అబద్ధాలు!

అతను తన కుటుంబం గురించి అడక్కుండానే ఆమె అంతా చెప్పింది. తన విజయవాడ జీవితం, భర్త ఐశ్వర్యం, సంతాన లేమి ... ఇంకా చాలా చెప్పింది. అవన్నీ నిజాలు!

ఆమెకు పిల్లలు లేకపోవడం మూర్తికి ఆనందం, ఆశ్చర్యం కలిగించాయి. ఆశ్చర్యానికి అర్థం ఉంది గాని ఆనందం ఎందుకో? అతనికే తెలియదు!

ఆమె భర్త గురించి తెలుసుకోవాలని ఆరాటం కలిగింది మూర్తికి. ఆమె అన్ని విషయాలూ చెప్పింది గాని భర్త విషయం ఎందుకో చెప్పలేదు.

ఇక ఉండబట్టలేక అడిగేశాడు: 'అంతా చెప్పావుగాని నీ భర్త విషయం చెప్పనేలేదు. అందంగా, బలంగా, ఆరోగ్యంగా ఉంటాడా?'

ఆమె పకపక మంది. అతను నివ్వెరపోయాడు. అలా అడిగినందుకు సిగ్గుపడ్డాడు.

"నాకు తెలుసు, బాబూ, నీ వడుగు తావని. అందుకే నే చెప్పలేదు." నవ్వుతూ అంది. "సరేలే, మా ఆయన అందచందాలు కదూ అడిగేవు? అందంగా ఉంటాడేమో గాని ఆరోగ్యవంతుడుమాత్రం కాదు."

"అంటే?"

"ఆయన కాలు, చేయి పనిచేయవు."

నమ్మలేనట్టుగా చూశాడు మూర్తి.

"నిజం, మూర్తీ. నాకు పెళ్ళయిన ఆరు నెల్లకే ఆయనకి పక్షవాతం కమ్మింది. ఆయన కుడికాలు, కుడిచేయి పడిపోయేయి. అప్పటినించీ మంచం, లేకుంటే చక్రాల కుర్చీ మీద దొర్లిస్తున్నాడు జీవితం. ఆ వ్యాధి బాగుచేయడానికి తిరగని ఊరంటూ, సలహా చేయని డాక్టరంటూ లేదనుకో" అని నిట్టూర్చింది. "ఈ కాలంలో అది పెద్ద వ్యాధి కాకపోయినా ఆయనకి కాలు, చేయి రావడం మాత్రం జరగదనిపిస్తోంది, మూర్తీ. అంత సులువైతే పంతొమ్మిది సంవత్సరాల కిందటే జరిగే మాట! ఏమంటావు?"

ఏమంటాడు? కృష్ణవేణి దురదృష్టానికి క్రుంగిపోతున్నాడు. కారులో తిరుగుతున్న కృష్ణవేణికి, పక పక నవ్వుతున్న కృష్ణవేణికి ఇంత దౌర్భాగ్యమా? తనే చేసుకొంటే ఆమె బ్రతుకిలా బండలపాలయ్యేదా? భగవంతుడు ఎంత నిర్దయుడు? చూస్తూ చూస్తూ అందాల కృష్ణవేణి బ్రతుకు కూలదోయడానికి మనసెలా ఒప్పింది? ఏ వైతేనేం కృష్ణవేణి బ్రతుకు మోడై పోయింది. ఎంత డబ్బుంటే మటుకు ఏం లాభం? సుఖం, సంతోషం, సంతానం అక్కర్లేదా? ఎందుకక్కర్లేదూ? ప్రతి స్త్రీకీ కావాలి. పాపం, కృష్ణవేణి ఎంత కుమిలిపోతూందో — లోలోపల?

"మూర్తీ! మా ఆయనకి నేనంటే ఎంత ప్రేమ తెల్సా! నేనొక గంట అతని దగ్గర లేకపోతే విలవిల్లాడి పోతాడనుకో. నేను తినిపించకపోతే భోజనం చేయడు. నే నెదురుగా లేకపోతే పచ్చి మంచినీళ్లయినా ముట్టడు. చెప్పాలంటే కాలకృత్యాలు కావించి పడుకోబెట్టే వరకూ — అన్నీ నేనే చేయాలి. గమ్మత్తు చూసేవా! తన కాలూ, చేయీ పడిపోవడం ఎంతో అదృష్టంగా భావిస్తా రాయన. నే నొక గంట కనిపించకపోతే చాలు అలుగుతాడు. ఓరి, బాబూ, అతని అలుగు ఆటకెక్కించడానికి నా తల ప్రాణం తోకకి వస్తాదనుకో." గబగబా అని సిగ్గుపడుతూ అంది: "నిజానికి అతనికి సేవ చేయడం నాకెంతో ఆనందంగా ఉంటాది, మూర్తీ."

అలా మాట్లాడ్డం నచ్చలేదు మూర్తికి. "నీ వదే జీవిత మనుకుంటున్నావా?"

"సరిగా మాటాడ్డు!" మనిషిని వేలితో తోసింది. అతని అసూయ, బాధ కనిపెట్టింది. నవ్వుకుంది.

"నీ యౌవనమంతా అడివి గాచిన వెన్నె లయిందన్న మాట!" తనలో తాను అనుకున్నట్టుగా అన్నాడు.

"ఏమో, బాబూ! ఆయన సన్నిధిలో యౌవనం చేసే సవ్వడి నాకు వినిపించదు."

మూర్తికి ఆ మాటలు అసహజంగా, అర్థరహితంగా అనిపించాయి.

అలా అనిపించడం ఆమె పసిగట్టింది.

"చూడు, మూర్తీ. పెడదారుల కెక్కించే అవకాశాలూ, పెడబుద్ధులూ మనిషి చుట్టుపక్కలకు రానంతవరకూ ఆ మనిషికి ఏమీ పర్వాలేదు. ప్రమాదం లేదు. అర్థం కాలేదా? ... అంతెందుకూ? ఇప్పుడు చూడూ. ఈ ప్రశాంత మైన తోటలో — నిన్ను చూస్తుంటే ఇలా నీతోనే ఉండిపోవాలనిపిస్తోంది. ఇంతకుముందు జీవితం నిస్సార మనిపిస్తోంది. తెల్సా."

మూర్తి తుళ్ళిపడ్డాడు. కృష్ణవేణి నవ్వింది.

"హాస్యం కాదు. నన్ను పెళ్లిచేసుకో గూడదూ! రెండో పెళ్లి" అంది నవ్వుతూనే.

ఏమిటి హాస్యం కాదంటూంది? మరి ఆ నవ్వెందుకు? — బుర్ర తిరుగుతోంది మూర్తికి.

"కృష్ణా! నీకు మతి పోలేదు గదా!" అన్నాడు. కాని అతని మతి పోతోంది!

"లేదు. నీవు చేసుకుంటానంటే మా ఆయన్ని ఒప్పిస్తాను. ఆయన ఒప్పుకుంటాడు కూడా."

"నేను త్వరలో తాతను కాబోతున్నాను—తెల్సా."

# ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

డని, ఈ మార్పును కోరుకుంటున్న మనిషి గుడ్డివాడయినా సరే ఇష్టపడి తమ రాబోయే తరం 'మంచి' కోసం సన్యాసిని భర్తగా ఎంచుకుందని పెంటయ్య గ్రహించలేక పోయాడు. ఎందుకంటే వాడు మార్పు కోరని మనిషి." నిజంగా రచయిత వ్యాఖ్యానం చాలా బావుంది. అవునుమరి, ఆశయాలకు, ఆశలకు కుంటి, గుడ్డి—ఇవేమీ అడ్డురావు.

—కోఘాటి యుగంధర్ (నాగపూర్—1)

* * *

ప్రథమ, ద్వితీయ బహుమతులు స్త్రీలకి రావడం మా స్త్రీజాతికే గర్వకారణం. 'అన్వేషి' నవల ప్రారంభంలోనే ఎంతో బాగుంది. మిగతా గేయాలు, కథలు కూడా ప్రభకి వన్నెతెచ్చాయి.

—గురజాడ సరస్వతీరావ్ (హైదరాబాదు)

* * *

చాలారోజులకు ముప్పాళ రంగనాయకమ్మ గారి కథను ప్రచురించినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వీరి రచన లన్నియు స్త్రీకి జరిగే అన్యాయాల్ని వ్యక్తం చేస్తూంటాయి. ఈ రచనల వల్ల పురుషుల హృదయాలను, ముఖ్యంగా యువకుల్ని ఏమాత్రం కదిలించ గలిగినా వీరి మనోభీష్టం నెరవేరినట్టే!

'సరికొత్త మనుషులు' లో కూడా అదే ఆరాటం, అదే హృదయస్పందన విదిత మవుతున్నాయి. సంఘం గురించి కొంచెం ఘాటుగా విమర్శించినా, హృదయానికి హత్తుకుపోయేలా ఉంది.

—పి. జగదీశ్వర్ రెడ్డి (వరంగల్)

* * *

ఆంధ్రప్రభ ఉగాది సంచిక ముఖచిత్రం 'బాపు' కుంచెలో చక్కగా విరిసింది. 'సరికొత్త మనుషులు' లాంటి కథ ప్రయోజనాత్మకమైనదిగాదని ఎవరనగలరు? ఇలాంటి కథలు మాత్రమే ప్రస్తుతం మన కవసరం. 'కో' అన్నది కొత్త తరం కవితలో "ఇప్పటి ధర్మజుడు కర్ణసేకి కట్టుబడి కట్టుకున్న ఆలిని అమ్ముకోడు" అని రాశారు. ఆలిని అమ్ముకోవడం అనేది సత్య హరిశ్చంద్రుడి కథలో కదటండీ, నారాయణ రెడ్డి గారూ! ధర్మరాజు కంటుగట్టారేం, కవిగారూ? "గత వర్షాన్ని తినేసిన కాలకన్య నవవర్షాన్ని కనేసి పారిపోయింది" అన్న దాశరథి గీతి ప్రతీకరంగా ఉంది.

'అన్వేషి' ఆదిలోనే ఊపుతో చదివిస్తూంది.

—కుమారి, ప్రేమ, రాజి (హైదరాబాదు)

* * *

ఆంధ్రప్రభ ఉగాది సంచిక అందాల మెరుగులు దిద్దుకొని, అపూర్వ కాంతుల్ని వెదజల్లుతూ ఉగాది శోభను నిండుగా సంతరించుకొని అందుకోగానే ఆనందం కలిగించింది. ముఖచిత్రం, ఉగాది వ్యాసాలు, కథలు — అన్నీ బాగున్నాయి. రంగనాయకమ్మ గారి 'సరికొత్త మనుషులు' సరికొత్త పంథాలో పయనించిం దనిపించింది. ఉగాది నవలల పోటీ నవల 'అన్వేషి' విమాత్న పోకడలతో ఆదిలోనే ఆసక్తికరంగా తోచింది. బహుమాన విజేతకు అభినందనలు. కనకదుర్గాదేవి వర్ణచిత్రం మీ సంచికకే ప్రత్యేక అలంకారంగా కనిపించింది.

—డాక్టర్ కె. కమల (విశాఖపట్నం)

* * *

డిజైన్లతో శ్రీ బాపుగారు వేసిన ఉగాది సంచిక ముఖచిత్రం చాలా బాగుంది. చూస్తున్నంతసేపు చూడాలనిపిస్తుంది. దిష్టి తగులుతుందేమోనని నేను కవరు వేశాను మా ప్రభకి. ఈ ఉగాది సంచికలోని కథలు; నాటికలు చాలా బాగున్నాయి. సీరియల్స్‌లో 'రేపటి వెలుగు', 'అన్వేషి' ప్రభకే హైలైట్. విద్వాన్ విశ్వంగారి 'బాంగ్లాదేశ్' పర్యటనానుభవాలు చదువుతున్నంతసేపు నేనూ 'బాంగ్లాదేశ్'లో ఉన్నట్లు ఫీలయ్యాను.

—జి. వి. నిర్మలాదేవి (పుత్తూరు)

* * *

బాపుగారి వసంత లక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన ప్రభ ముందుగానే ఉగాది ఆహ్వానాలను ఇస్తూ, హృదయాలను రంజింపజేసే కథలతో, సంపూర్ణ వసంతశోభతో మా ఇంటికి వచ్చింది. మొదటి బహుమతి పొందిన ఎ. రాధారాణి గారి 'అన్వేషి' సీరియల్ మొదటిలోనే మా మనస్సు నాకట్టుకుంది. సంఘానికి వెరచి, వితంతువైన సరోజ జీవితం క్రొత్త మలుపులో తిరగబోయే సదవకాశాన్ని జారవిడుచుకున్న అమాయకమైన అబల, ('కాలం మారింది') అనే కథలో.

శ్రీమంతుడు, సంస్కారవంతుడైన వాడికి గృహిణిగా సమస్త సౌఖ్యాలను అనుభవించుతున్నా, అనూరాధ చిన్ననాటి స్నేహితుడైన శివరాం యెడల పవిత్ర ప్రేమారాధన, ఆమె నిష్కళంకమైన ఆత్మకు దర్పణం వంటిదే కాకుండా బాహ్య సౌందర్యాన్నే ఆరాధించిన వారి మనసులను తట్టి లేపుతుందంటే అతిశయోక్తి లేదు.

—డి. ఎ. నరసింహారావు పట్నాయక్ (లకిడికాపూల్)

* * *

'సరికొత్త మనుషులు' — ఆంధ్రప్రభ ఉగాది ప్రత్యేక సంచికలో పడిన కథ—ప్రత్యేకంగా చెప్పుకోతగ్గ రచన. కొత్త ఊపిరితో, కొత్తరకంతో హాట్‌హాట్‌గా థాట్ ప్రొవోకింగ్‌గా సంతృప్తి పరుస్తుంది — మరుక్షణం డిస్టర్బ్ చేస్తుంది. ఎంతో నిండుగా ఉంది. నాయనమ్మ కథలకి స్వస్తిచెప్పే రచన చేసిన శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మగారికి హార్టీ కంగ్రాచ్యులేషన్స్.

—సి. ఎస్. శర్మ (సునాబేడ)

* * *

ఏనాడో ఏ యుగంలోనో ఎప్పుడో ఎక్కడో బ్రహ్మరాక్షసులుండే వాళ్లనీ, వాళ్లు ఎన్నో ఘోరాలు సలిపారనీ పుక్కిట పురాణాలుగా చెప్పుకుంటుండేవాళ్లం. కాని, ఈ నాడు ఈ యుగంలో కూడా ఇప్పుడే ఇక్కడే నరరూప రాక్షసుల కేమీ తీసిపోలేదని బాంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన మానవ మారణహోమం వల్ల రుజువవుతున్నది. ఈ నరరూప రాక్షసులు అందిన అబలలందరినీ అనుభవించారు. ఎందరో అభాగినులను భంగపరిచారు. ముక్కుపచ్చలారని ముద్దుగుమ్మ లెందరో ఈ కరకు కసాయిల కబంధ హస్తాలలో మ్రగ్గిపోయారు. శ్రీ విద్వాన్ విశ్వం తమ 'బాంగ్లాదేశ్' పర్యటనానుభవాలను సినిమారీల్‌లాగా కళ్లకు కట్టినట్లు తెలియజేస్తూంటే బాంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నట్లే అనుభూతి కలుగుతున్నది.

—బసవరాజు హరికిషన్ రావు (గుంటూరు)

---

పోయాడు. కాని కన్నీళ్లు కార్చాడు.

కృష్ణవేణి కారుమీద టౌనువరకూ దిగబెడతా నంది. మూర్తి నడిచి వెళ్లిపోగలనన్నాడు.

ఆమె బలవంతం చేయలేదు.

కారులో కూర్చుంది. ఇంజను స్టార్టు చేసింది.

మూర్తి గుండెలు బరస్టయాయి. "కృష్ణా!" అన్నాడు. దేవుణ్ణి కాదు, తన దేవతని. అది పెనుకేక. ఆ కేకలో బాధ, భయం, బొంగురూ ఉన్నాయి. ఆ కేక 'నన్ను వదిలిపోవడం నీకు న్యాయమా' అంటూంది.

అంతే! అంతవరకూ ఆమె కూడా అనుభవిస్తున్న భయంకర బాధనీ, దుఃఖాన్నీ, కాబోతున్న దూరాన్నీ భరించ శక్యం కాలేక దబ్బున డోర్ తెరుచుకొని పైకొచ్చింది. వచ్చి మూర్తిని బిగువుగా, బలంగా, తీవ్రంగా, ఎముకలు పెళపెళ విరిగేటట్టుగా పెనవేసుకుంది. పెదాలు, తల, నుదురు, బుగ్గలు, కనుబొమ్మల కింద, మెడకింద— అక్కడ, ఇక్కడ అనకుండా అతని ఒళ్లంతా ఊపిరి సలపని ముద్దులతో ముంచెత్తింది. అతని వక్షాన్ని కన్నీళ్లతో అభిషేకం చేసింది.

గాలీ, ఎండా ఆ క్షణంలో స్తంభించిపోయాయి. పరిసరాలు ఊపిరి బిగబట్టాయి. వారిద్దరి బాధ అర్థమవుతున్న దన్నట్టుగా ఒక పక్షి జంట చెట్టుమీంచి తిలకిస్తూంది. ఉడుత చూసిచూసి అర్థం గాక తుర్రుమంది. అర్థంచేసుకోవడానికీ, చేసుకోపోడానికీ — అవి తప్పించి మరో ప్రాణి లే దక్కడ.

చివరిసారిగా గట్టిగా ముద్దుపెట్టుకుంది. 'వస్తా'నని ఒకే ఒక మాట అంది. గబుక్కున కారు ఎక్కింది.

కారును పోనిచ్చింది. వెనక్కి తిరిగి చూడకుండా స్పీడుగా పోనిచ్చింది. వెనక్కి చూసే ధైర్యం ఆమెకు లేదు.

మూర్తి అమూల్యమైన వస్తువు పోగొట్టుకున్న వాడిలా, పాతిన రాటలా ఉండిపోయాడు వెళ్లిపోతున్న కారుని కనుచూపు మేర వరకూ చూస్తూ, కన్నీళ్లు కారుస్తూ.

అతణ్ణి భగవంతుడు కూడా ఓదార్చలేడు.

కృష్ణవేణి చలువతో — ఈ చిన్న కాగితంతో — రెండో కూతురు పెళ్లి చేయగలడు. వరహాలరాజు దగ్గర నగా నట్రా విడిపించివేయగలడు. కారుతున్న ఇంటిని కారకుండా చేయగలడు. తండ్రి రోగానికి మందులూ, పెద్ద కొడుకు స్కూలు జీతం, పెద్ద కూతురు పురుడు ఖర్చులూ, పిల్లల ఆకలి దప్పులూ, చిన్న చిన్న అప్పులూ తీర్చేయగలడు.

ఇక ఫైనాన్షియల్‌గా ఏ బరువూ లేకుండా ఈదేయగలడు.

కాని మూర్తికి తృప్తి లేదు. వరహాలరాజు దగ్గర రూపాయి అప్పు పుచ్చుకున్నంత తృప్తి కూడా కలగలేదు. అయినా, కృష్ణవేణి మామూలు మనిషి కాదు, దేవత! దిగొచ్చిన దేవత - అనుకున్నాడు. ★